


భాగ్యనగరి సరికొత్త హోదాను సంతరించుకుంది. 416 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో
ఎన్నెన్నో మైలురాళ్లను దాటుతూ వచ్చిన హైదరాబాద్ సోమవారం 'గ్రేటర్'గా ఆవిర్భవించింది.
'నిండిపోనీ నా నగరం నిండుగా జనంతో' అనే కులీ కుతుబ్‌షా ఆకాంక్షను నిజం చేస్తూ 65 లక్షల
పైచిలుకు జనంతో అలరారనుంది. 'మహా' నగర పాలికగా దేశంలోని అగ్రశ్రేణి
నగరాల సరసన అధికారికంగా చేరేందుకు ఎ-వన్ సిటీ హోదా దిశగా అడుగులు వేస్తోంది...

# 'Greater' Issues



గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న సివిఎస్‌కె శర్మ

**నిజంగా గ్రేట్ చేస్తా....!**

గ్రేటర్ హైదరాబాద్ తొలి కమిషనర్ శర్మ

ప్రపంచస్థాయి నగరాల సరసన హైదరాబాద్‌ను చేర్చేందుకు కృషి చేస్తానని డాక్టర్ సివిఎస్‌కె శర్మ అన్నారు. 'గ్రేటర్ హైదరాబాద్' స్పెషలాఫీసర్‌గా, కమిషనర్‌గా సోమవారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. దాదాపు వంద దేశాల్లో పర్యటించిన అనుభవం ఉన్న తాను హైదరాబాద్‌ను ఆయా దేశ నగరాలకు దీటుగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు తెలిపారు.పౌర స్నేహపూరిత వాతావరణం కల్పించడం ద్వారా నగరాభివృద్ధిలో ప్రతి పౌరుడిని భాగస్వామ్యుడిని చేయనున్నట్లు చెప్పారు. మురికివాడలు లేని నగరంగా మలిచేందుకు చొరవ చూపుతానని, మౌలికవసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని ఆయన అన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌పై సమగ్రంగా విశ్లేషించుకొని అభివృద్ధి అసమానతలకు తావివ్వకుండా అభివృద్ధి పరచనున్నట్లు డాక్టర్ శర్మ తెలిపారు. మహానగరానికి సారథ్యం వహించే మహత్తరమైన అవకాశం తొలిసారిగాతనకు దక్కడం సంతోషం కలిగిస్తోందని,అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో నగరాభివృద్ధి పెద్దపీట వేయనున్నట్లు చెప్పారు.

**పూర్వాపరాలు..**

*గ్రేటర్ ఆలోచన ఎప్పుడొచ్చింది : 1950లోనే*

2005, జూలై 20న గ్రేటర్ హైదరాబాద్ నోటిఫికేషన్ గ్రేటర్ వ్యతిరేకంగా కోర్టును ఆశ్రయించిన కక్షిదారులు అసదుద్దీన్ ఓవైసీ, మోజంఖాన్, సయ్యద్ పాషా ఖాద్రీ, ఎంఐఎం కార్పొరేటర్లు, గడ్డి అన్నారం మున్సిపల్ చైర్మన్ బద్దం సుభాష్‌రెడ్డి

***ఎప్పుడు కేసు వేశారు? :*** 2005, ఆగస్టు 8న ప్రజాప్రయోజనాల వ్యాజ్యం కక్షిదారుల వాదన ఏమిటీ? : అధికార వికేంద్రీకరణ జరగాల్సిన సమయంలో కేంద్రీకరణ ఏమిటన్నది? శివార్లలో సమస్యలు పెరుగుతాయి, అభివృద్ధి కుంటుపడుతుందన్నది.

***ప్రభుత్వం ఏం చెప్పింది :*** నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది. 2021నాటికి జనాభా 136లక్షలకు చేర వచ్చు. ఇప్పటికే 700కిలోమీటర్ల విస్తరించిన నగరాన్ని గ్రేటర్‌గా మారిస్తే మరింత అభివృద్ధిని సాధించవచ్చు. అంతర్జాతీయంగా గుర్తింపూ వస్తుంది. నగరాన్ని మరెంతగానో అభివృద్ధీ చేయవచ్చు.

కోర్టు ఏంచెప్పింది : ప్రభుత్వానికి ఆ అధికారం ఉంది. ప్రజా సంక్షేమం కోసం, పరిపాలనా సౌలభ్యం కోసం ప్రభుత్వాలు తీసుకునే ఎటువంటి నిర్ణయాల్లో మేం జోక్యం చేసుకోం. ఫిబ్రవరి 1న గ్రేటర్‌పై మరో నోటిఫికేషన్ ఏప్రిల్ 16న గ్రేటర్ ఏర్పాటు చేస్తున్నట్లు జీవో 261 జారీ జీవో 261 జారీతో గ్రేటర్ ఏర్పాటు కావడం 1950లో వచ్చిన ఈ ఆలోచనకు 57 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత సాకారం లభించడం జరిగింది.

**మైలు రాళ్లు....**

* రాజధాని నగర పాలన కోసం ప్రత్యేకంగా 1869లో 'బల్దియా' ఏర్పాటైంది.

* అప్పట్లో 'కొత్వాల్-ఎ-బల్దియా' హోదాలోని అధికారి పోలీసు కమిషనర్‌గా శాంతి భద్రతలను పర్యవేక్షించడంతో పాటు నగర ప్రధాన మెజిస్ట్రేట్‌గా న్యాయపాలన, స్థానిక పాలనా వ్యవహరాలను నిర్వహించేవారు.

* నగరంలో 1869లో మున్సిపల్, రోడ్ల నిర్వహణ విభాగాలను ఏర్పాటు చేశారు. అదేయేట మునిపల్ కమిషనర్ పోస్టును ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. శివారు ప్రాంతాల కోసం ప్రత్యేకంగా చాదర్‌ఘాట్ మునిపల్ బోర్డును ఏర్పాటు చేశారు.

* 1933లో రెండు మునిసిపల్ బోర్డులను విలీనం చేసి 'మునిపల్ కార్పొరేషన్ 'గా ప్రకటించారు.

* 1934లో తొలిసారి ఎన్నికలు జరిగాయి.

* 1942లో నగర పాలక సంస్థ అధికారులకు, ప్రభుత్వ ఉన్నతాధికారుల మధ్య తీవ్ర విభేధాలు తలెత్తాయి. దీంతో మునిసిపల్ కార్పొరేషన్‌ను రద్దు చేశారు. దీంతో ప్రభుత్వ ఉన్నతాధికారిని ఇన్‌చార్జ్‌గా నియమించారు. 1950-51 వరకు ఇన్‌చార్జ్‌ల హయంలోనే పరిపాలన కొనసాగింది.

* సికింద్రాబాద్‌ను 3 ఆగస్టు 1960లో హైదరాబాద్ కార్పొరేషన్‌లో విలీనం చేశారు.1952-54లలో హైదరాబాద్ నగర మొట్టమొదటి మేయర్‌గా మాడపాటి హన్మంతరావు ఎన్నికయ్యారు.

* 1960 నాటికి నగర జనాభా సుమారు 16 లక్షలు. నగర విస్తీర్ణం సుమారు 73 కి,మీ. అప్పట్లో కార్పొరేషన్ వార్షిక బడ్జెట్ రు 1. 5 కోట్లు.

* 1960 తర్వాత నుంచి రాజధాని నగరానికి వివిధ ప్రాంతాలనుంచి రవాణా సౌకర్యాలు పెరగడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి స్థిరపడేవారి సంఖ్య అధికమైంది. దీంతో నగరంలో పారిశ్రామిక రంగం యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి సాధించింది. 1970 నుంచి విద్యా, పరిశోధన రంగాలకు ప్రాధాన్యత లభించింది. 1990లలో ఐటి కేంద్రంగా గుర్తింపు పొందింది.

* 16 ఏప్రిల్, 2007న 12 మున్సిపాలిటీలను కలుపుకొని గ్రేటర్‌గా ఆవిర్భావం.

**గ్రేటర్ బీజం 1950లోనే...**

గ్రేటర్ ముందు............................................. గ్రేటర్ తర్వాత

హైదరాబాద్ విస్తీర్ణం : 172 చ.కి.మీ ..............................625 చ.కి.మీ

జనాభా : 41 లక్షలు ..................................................దాదాపు 67లక్షలు

కార్పొరేటర్ల సంఖ్య : 100.......................................... 150

జిల్లాల పరిధి : హైదరాబాద్, రంగారెడ్డి ...................హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్

మునిసిపల్ పరిధి : ఎంసిహెచ్ ................................మరో 12 మునిసిపాలిటీలు(గ్రేటర్‌గా)

నీటి సరఫరా : మెట్రో పాలిటన్ వాటర్ బోర్డు...........గ్రేటర్ మెట్రో పాలిటన్ వాటర్ బోర్డు

శివార్లు : హుడా ...................................................హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండిఏ)

సర్కిళ్లు: ఏడు ........................................................17

జనసాంద్రత : 21,048 మంది చ.కి.మీకు.................. 8480 మంది( అంచనా)

**20 ఏళ్ల ప్రస్థానానికి గ్రేటర్ తెర**

ఎల్‌బి నగర్: గ్రామ పంచాయతీల వి లీనంతో మునిసిపాలిటీలుగా ఏర్పడిన శి వారు పురపాలక సంఘాల 20 ఏళ్ల ప్రస్తా నం సోమవారంతో ముగిసింది. 1987 ఫిబ్రవరిలో ప్రభుత్వం నగర శివారుల్లో లాల్‌బహదూర్‌నగర్, అల్వాల్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, ఉ ప్పల్, కాప్రా, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి మున్సిపాలిటీలను ఏర్పాటుచే సింది.

*కథ ముగిసిందిలా...*

1988లో తొలిసారిగా వీటికి ఎన్నిక లు నిర్వహించారు. 1992లో పాలకవర్గ పదవీకాలం పూర్తికాగానే 1992జూలైలో మునిసిపాలిటీలకు స్పెషల్ ఆఫీసర్లను ని యమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చే సింది. పదేళ్ల ప్రత్యేక అధికారుల పాలన లో కొనసాగిన తరువాత మునిసిపల్ పాలకమండళ్లకు 2000, మార్చి 9న మ ళ్లీ ఎన్నికలు నిర్వహించారు. 2005లో వారి పదవీకాలం పూర్తికాగానే మళ్లీ ప్రత్యేక అధికారుల పాలనను విధించారు. తర్వాత ప్రభుత్వం ఆలోచనలో భాగం గా వాటన్నింటిని గ్రేటర్‌లో విలీనం చే స్తూ సోమవారం ఉత్తర్వులు జారీ అ య్యాయి. దీంతో వీటి కథ ముగిసింది

*ఒక్కసారికే తెరమరుగైన గడ్డి అన్నారం*

1979లో సరూర్‌నగర్ గ్రామపంచాయతీ నుంచి వేరుచేసి గడ్డిఅన్నారం గ్రామపంచాయతీని ఏర్పాటు చేశారు. అటు పై నవంబర్ 25, 2000లో మునిసిపాలి టీగా ఏర్పడిన గడ్డిఅన్నారం కౌన్సిల్‌కు 2002, జనవరి 22న ఎన్నికలు జరిగా యి.బిజెపికి చెందిన బద్దం సుభాష్‌రెడ్డి ఛైర్మన్‌గా ఎన్నిక కాగా, 21 మంది కౌన్సిలర్లు ఎన్నికయ్యారు. 2007, జనవరి 29 తో కౌన్సిల్ పదవీ కాలం ముగిసింది. ఒకే ఒక్కసారి ప్రజాప్రతినిధుల పాలన లో కొనసాగిన పురపాలక సంఘంగా గ డ్డిఅన్నారం రికార్డులకెక్కింది. 2.25 కి. మీ. విస్తీర్ణంలోని ఈ మునిసిపాలిటీ గ్రేట ర్ హైదరాబాద్ దక్షిణ మండలం పరిధి లో ఓ సర్కిల్‌గా మారనుంది. వీటి పరిస్థితీ అంతే!
రామచంద్రాపురం, పటాన్‌చెరువు మునిసిపాలిటీలు ఏర్పాటైన సంవత్సరం లోగానే తెరమరుగయ్యాయి.

**Courtesy: Andhra Jyothy**